342)సామంతం/ ఖరహరప్రియ

ప॥ ఎంత వలచితివయ్యా యింతికి। చెంతనుండే లేతనవ్వే సేసపాలుగావా॥

చ॥ చెలి నీపై జిగురాకు చిదిమివేసితేను। వలరాజడిదమిని వంచించితివి।
వెలయగ విరహపువేళ వాడెక్కుగాక। మెఱపున గదిసితే మెత్తనేకాదా॥

చ॥ బిసరుహాక్షి పుష్పాడి ప్రేమ నీపై జల్లితేను। వసంతునిచొక్కనుచు వసివాడేవు।
వెస దెరమరగైతే వేగమే నామెక్కుగాక। రసికత నొద్దనుంటే రజమే కాదా॥

చ॥ అలమేలుమంగ సురటట్టే నీపై విసరితే। మలయానిలు వేడంటా మాటువెట్టేవు।
తలచి శ్రీవేంకటేశ దవ్వైతే వేడెక్కుగాక। చలపట్టి కూడితివి చల్లనేకాదా॥